

కలిసిన చేతులు  చిత్రం—గోపాలంకరరావు (హైదరాబాదు—20)

[హోటల్ భవనం. సారథి, లలితతోపాటు ప్రవేశిస్తాడు. ఫుల్ సూటులో ఉంటాడు. లలిత లేత నీలిరంగు చీరపైన అదే రంగు జాకెట్టు వేసుకుని, అందంగా ముడి పెట్టుకుంది. ముడిపైన ఎర్ర గులాబి ఓ పక్కగా. అతని వెనక ఒయ్యారంగా నడుస్తూ వెళుతుంది. మేనేజరు వాళ్ళని చూసి లేచి ఎదురు వస్తాడు. లలితవైపు చూసి విలాసంగా నవ్వుతాడు.]

మూర్తి : హల్లో, మిస్టర్ సారథి, కమాన్! వెరీ గ్లాడ్ టు మీట్ యూ. ఏమిటి? ఎలా ఉంది మీ ఆఫీసు? మీకు గోల్డ్ మెడల్ వచ్చిందని విన్నాను. ఐ. ఏ. ఎస్. లో ఫస్ట్ వచ్చారటగా! కంగ్రాట్స్!

సారథి : థాంక్స్! మా ఆఫీసుకన్నా మీ హోటలే నాకు నచ్చింది. చాలా చక్కగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. ఐ లైక్ ఇట్. సో మచ్ టిడీనెస్. రియల్లీ ఐ లైక్ ఇట్!

మూర్తి : థాంక్యూ, సార్! పదండి. బోయ్! అయ్యగారికి ఫామిలీ రూమ్ చూపించు. (లోపలినుంచి బోయ్ గొంతు: "ఎస్, సార్!" అని వినిపిస్తుంది.)

సారథి : ఫోను చేసి వస్తాను, లల్లీ! వన్ మినిట్. (అతడు ఫోను వైపుకి వెళతాడు.)

మూర్తి : లలితాదేవి! సారధిగారితో మీ పరిచయం ఎప్పటినుండి? )

(సారథికి వినిపించకుండా అడుగుతాడు.)

లలిత : అందమైన గులాబీలు ఎక్కడున్నా మీ లాంటి మహానుభావులకి తెలిసిపోతుందేమో!

మూర్తి : ఎస్. దటీజ్ కరెక్ట్. అందులోను ముళ్ళున్నా మీ లాంటి సుకుమారి మొగ్గలు. అందుకే మీ అందం మరింత మెరిసిపోతోంది.

లలిత : ఐ హేట్ టు హైడ్ మై బ్యూటీ. మరో సంగతి. స్వేచ్ఛగా, హాయిగా ఎగిరిపోవాలి మనం ప్రతిక్షణం! ఇంత అందం పోసి పడి ఆస్వాదిస్తూంటే ముసలమ్మల్లా ముసుగులతో ఇంట్లో దాక్కోవడం నాకు నచ్చదు.

మూర్తి : గుడ్! దట్ ఈజ్ సో నైస్! సారధిగారొస్తున్నారు. వస్తాను మరి. (అతడు తన సీటు వైపుకి వెళ్ళిపోతాడు, ఆమె చేతిని మృదువుగా నొక్కి.)

సారథి : కమాన్, లల్లీ! ఈ రూములో ఎవరూ లేరు! (ఓ ఫామిలీ రూములో కూర్చుంటారిద్దరూ. లలిత హాండ్‌బాగ్‌లోనించి చిన్న అద్దం తీసి రుమాలుతో చెక్కిళ్ళపై మృదువుగా పౌడ రద్దుకుంటుంది.)

లలిత : (అద్దంలోకి చూస్తూనే) ఊఁ. కమాన్, డియర్! చెప్పండి—మీ భార్యామణిగారేమన్నారు మన గురించి? అసలావిడ గారికి నా గురించి ఎవరు చెప్పారో? (అద్దం పెట్టేసి బాగ్ నొక్కేస్తుంది.)

సారథి : (బోయ్ కాఫీ తెచ్చి పెట్టి వెళ్ళిపోగానే, కాఫీ కప్పు ఆమె ముందుకి తోసి కలుపుతూ) ఇఫ్ యూ డోంట్ మైండ్, ఐ వాంట్ టు లైట్ ఎ సిగరెట్!

లలిత : ఓ. కే. దాని కింత అడగడం ఎందుకూ? నిజంగా నాకు సిగరెట్ తాగే వాళ్ళంటే గౌరవం. ఐ లైక్ దెమ్. హీరోల్లా ఉంటారప్పుడు.

(సిగరెట్ వెలిగించుకుంటా డతడు.)

సారథి : థాంక్యూ, డియర్! అందుకే నీ కోసం నా మనస్సు ఇంత తహతహ! బట్ దట్ డెవిల్, ఆదే సావిత్రి సిగరెట్ ముట్టుకుంటే చాలు. రాక్షసిలా అరుస్తుంది. ఈ సిగరెట్ దగ్గరే గలాభాన నీ పేరు చెప్పేశా నా రోజున. ఎవ రన్నది. ఏం చేస్తాడని అడిగింది. ఆ తరవాత నా డైరీలో నీ అడ్రసు కూడా చూసిందనుకో. నిజంగా ఈ ఆడవాళ్ళకి లక్ష అనుమానాలు, డార్లింగ్. అందులోను భార్యలకి మరీను!

లలిత : నిజమే. భార్య కాక ముందు ఆ ఆడదే ఏం చెప్పినా అందంగా ఉంటుంది! కాని, పెళ్ళవగానే మంచి చెప్పినా, చేదుగానే ఉంటుంది లెండి. డార్లింగ్! మీలాంటివా ళ్ళందరూ కలిసి ఓ సంఘం పెట్టాలోయ్! భార్యల్ని వదిలేసి, ప్రియురాళ్ళతోనే కాలం గడపాలని మీరు లోకానికి చాటి చెప్పాలి! అప్పు డేమవుతుందో చూశారా? భార్యలనే వాళ్ళే ఉండరు. అందరూ ప్రేమ పక్షులే! (వచ్చే నవ్వు నణచుకుంటుంది.)

సారథి : నిజంగా! ఏమి టమాషా? విషగాని ఎక్కిందా ఏమిటి, నా మీద విరుచుకు పడుతున్నావు?

లలిత : రామ రామ. అంతపనే! ఏదో సరదాకి అన్నాను. ఊఁ, ఇంతకూ ఏమయిం దా రోజున? నా ఫోటో చూసిందా? ఐ పిటీ హెర్. పాపం, నిజంగా ఓ మగాడి భార్య కది ఎంత బాధో?

సారథి : అ దెందుకోయ్?

లలిత : అవునవును—అ దెందుకూ? ఆడదానికి మనస్సుండదు గదా! ఆ పైన పెళ్ళయితే ఆడదాని కసలు బాధ పడేందుకు గుండె లెక్కడివి? ఊఁ! అంటాడే, మమ్మల్ని ఫోన్లో పిలిచి హోటలుకు రమ్మన్నాను కదూ? పాపం! మన సంభాషణకూడా విన్న దన్నారుగా? ఏమంది. పాపం?

సారథి : ఏమో? ఏమనుకుందో మనసులో! నౌకరు ఫోను అందుకుని నాకని తెలియక ఆ మహారాణిని పిల్చాడు! నువ్వేమో ఆ తీయని కంఠం రాణిగారి చెవుల్లో ఊదేశావు! అఫ్ కోర్స్, ఏదో ఏమార్చి చెప్పేశాననుకో! కాని, కాస్త అనుమానంగా ఉందోయ్, డార్లింగ్, మన కథ కనిపెట్టేసిందని.

లలిత : అంతే, మీకూ భయమే నన్న మాట, భార్యామణి అంటే?

సారథి : నాన్సెన్స్! భయంగాదు, డియర్, అనవసరంగా లేనిపోని గొడవ చేస్తుందేమోనని!

లలిత : అయినా, ఇందులో తప్పేముంది? ఇద్దరు ఆడవాళ్ళు స్నేహంగా ఉన్నట్టే మనమూ ఉంటున్నాం. మీరు నాకు నచ్చారు. నా స్నేహ భావాలు మీకు నచ్చాయి. స్నేహం ప్రేమగా మారింది. దట్సాల్! పెళ్ళయినంత మాత్రాన మరో ఆడదాన్ని చూడకూడదని రాసి పెట్టుందా? ఒక వేళ ఉన్నా, నిజంగా ఎంతమంది మగవాళ్ళలా ఉన్నారో కాస్త చెప్పండి! అయినా, మనస్సుని అలా కళ్ళెం వేసి పట్టుకుంటే లాభం ఏమిటి? స్వర్గం వస్తుందని వాళ్ళ నమ్మకం? బట్ ఐ నెవర్ బిలీవ్ దట్ హెవెన్, సారథీ! కనిపిస్తున్న ఆనందాన్ని కాళ్ళ దన్నుకుని, ఎక్కడో చచ్చాక స్వర్గం దొరుకుతుందంటే నవ్వొస్తోంది! (నవ్వుతుంది.)

సారథి : ఉష్! ఎవరిది (మధ్యలో ఆగిపోతా డతడు. ఎవరో డోర్ తోస్తున్న చప్పుడు వినిపిస్తుంది అంతలో.)

నాటిక

# పద్మవ్యూహం

– యలమంచిలి ఝాన్సీలక్ష్మి

## పాత్రలు

సావిత్రి

రాజా

సారథి

మూర్తి — హోటలు మేనేజరు

లలిత

నాగన్న — నౌకరు

జడ్జి

ప్లీడర్లు (ముగ్గురు)

లలిత : ఏమిటలా ఆగిపోయారు? అరే! ఎవరో వస్తున్నారు మన రూమ్‌లోకి. ఈ రో జెందుకనో హోటల్ రష్‌గా ఉంది! (ఆమె లేచి నిలబడుతుంది. అంతలో వస్తుంది సావిత్రి.)

సారథి : (నివ్వెరపోతూ) నువ్వా! సావిత్రీ? ఏమిటీ!... ఫోన్ కాల్ వచ్చిందా? నౌకర్ని పంపకపోయావా? అయినా, నీ కెలా తెలిసింది, నే నిక్కడున్నట్టు? (తడబడిపోతాడు.)

సావిత్రి : (లలితను క్షణంపాటు చూసి అంటుంది.) కూర్చోండి. ఎవరూ చెప్పలేదు నాకు. మీ రున్నారని నాకు తెలియదు. నా క్లాస్‌మేట్ పెళ్ళి జరిగింది నిన్న. ఈ హోటల్లో పార్టీ ఇస్తున్నారు స్నేహితులకీ, చుట్టాలకీ. పిలిస్తే వచ్చాను. బేరర్ ఖాళీగా ఉందన్నాడు. ఈవిడ మిస్ లలిత అనుకుంటాను.

లలిత : ఎస్. యూ ఆర్ కరెక్ట్, మేడమ్! కాని, మీ కెలా తెలుసు?

సావిత్రి : మా శ్రీవారి డైరీలో చూశాను మొన్న. మీరు మరీ అందంగా ఉన్నారు ఫొటోకంటే.

(సారథి కలవరపడిపోతాడు. సావిత్రి వైపు చూడలేక తల వంచుకుంటాడు.)

లలిత : థాంక్స్ మీ కాంప్లిమెంట్‌కి. కూర్చోండి.

సావిత్రి : లేదు, వెళ్ళిపోతాను. ఎక్స్‌క్యూజ్ మి! తెలియక వచ్చాను. మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్టున్నాను. బై. మళ్ళీ కలుద్దాం. వస్తాను. (అంటూ భర్త వేపు చూసి గభాల్న తలుపులు తెరుచుకుని, నిబ్బరంగా నవ్వి వెళ్ళిపోతుంది.)

లలిత : పూర్ క్రీచర్! కోపమంతా తలుపుల మీద చూపించింది. సో సారీ, మిస్టర్ సారథీ! కోర్టు విచారణ ఉంటుందనుకుంటా బహుశా మీకు.

సారథి : ఐ డోంట్ కేర్. ఉండనీ. నా సుఖాన్ని నేను వెతుక్కుంటాను, అంతే! మధ్యలో ఆమె కెందుకు భయపడాలి?

లలిత : గుడ్! అలా ఉండాలి! నిజంగా మగవాడ్నని నిరూపించుకున్నారిప్పుడు. ఎవరి ఆనందం వారిది. కావాలనుకుంటే సావిత్రిగారిని కూడా మరో బాయ్ ఫ్రెండ్‌ని వెదుక్కోమనండి!

సారథి : (కోపంగా) లలితా!

లలిత : ఓ, సారీ! మీరు మగవాళ్ళు కదూ? పైగా ఆమె గారికి తాళికట్టిన భర్త కూడా కాబోలు! సో సారీ, డార్లింగ్! కాని, అందులో ఏం ఉందోయ్? మీ స్వేచ్ఛకి ఆమె అడ్డు రానప్పుడు, ఆమె స్వేచ్ఛకి మీ రెందుకు అడ్డు వెళ్ళాలి?

సారథి : స్టాప్ దట్ నాన్‌సెన్స్, లల్లీ, నా కిష్టం లే దా స్వేచ్ఛ!

లలిత : (విలాసంగా కనుబొమలు కదిలిస్తూ) ఐటీ, ఐటీ! నాతో ఎలా కలిసి తిరుగుతున్నారు మీరు? నే నాడదాన్ని కాదా?

సారథి : నీ కింకా పెళ్ళి కాలేదుగా?

లలిత : ఐ సీ! రియల్లీ సుపర్బ్ మీ వాదన! పోనీ మీరు చేసుకోగూడదూ నన్ను?

సారథి : (ఆశ్చర్యంతో) నేనా? నిన్నా!

లలిత : (నవ్వుతూ) ఎస్! నన్నే, డార్లింగ్! ఏం పనికిరానా? అందంగా లేనా? లేక కట్నం తేలేదనా?

సారథి : (సిగరెట్ ఆష్ ట్రేలో వేస్తూ) నో. నో. అదేం కాదు, లల్లీ! పెళ్ళి నీ మనస్తత్వానికి సరిపడదు.

లలిత : పోనీ మీకు సరిపోతుందేమో! ఎలాగో సర్దుకుందాం.

సారథి : (ఇబ్బందిగా కదులుతూ) అదికాదు, డియర్! పెళ్ళంటే ఎన్నో చికాకులుంటాయ్— పిల్లలు, సంసారం, చదువులూ, వాళ్ళ పెళ్ళిళ్ళూను. ఇంకా ఎన్నో. రవంతైనా విశ్రాంతి దొరకదు.

లలిత : (నవ్వుతూ లేచి నిలబడుతుంది.) కమాన్, డార్లింగ్! నాకు తెలుసు లేవోయ్ ఆ సంగతి. సంఘంలో మీ రో పెద్ద ఆఫీసరు గదా? దానికి తగినట్టు ప్రతిష్ఠ కావాలి! ఆ ప్రతిష్ఠకోసం తప్పకుండా పెళ్ళీ, పెళ్ళాం. ఆనందంకోసం నాలాంటి వన్నెల చిన్నారితో స్నేహం. ఇంకా తనివి తీరకపోతే విస్కీ. కమాన్. లెటజ్ గో. పెళ్ళి గిళ్ళి ఏమీ వద్దు... 'హాబీ'తో ఇంగ్లీషు సినిమాకి వెళ్దాం, మంచిదీ—పద.

సారథి : కొన్నిసార్లు నువ్వు నాకు రవంతైనా అర్థంగావు, లలితా!

(ఇద్దరూ వెళ్ళిపోతారు. స్టేజిమీద లైట్లు ఆరిపోతాయి. ఈ సారి మూడు గదులున్న ఇల్లు కనిపిస్తుంది. హాల్లో రాజా, సారథి కూర్చుని ఉంటారు. సావిత్రి లోపల వంట ఇంట్లో పని చేస్తున్నట్లు గిన్నెలు కదిలించిన శబ్దం వినిపిస్తుంది.)

రాజా : ఆ ఆఫీసులోనే ఉద్యోగం దొరుకుతుందని నే ననుకోలేదోయ్, సారథీ, నీ రికమండేషన్ మూలానే పనయ్యింది.

సారథి : ఆ మేనేజరు మనకు తెలిసినవాడే. అందుకే సులభంగా పనయిపోయింది. అదిగాక సావిత్రికీ, అదే నా వైఫ్— అతని భార్యకీ మంచి స్నేహం.

రాజా : ఐ సీ. నీ పెళ్ళికి రాలేక పోయాను. మీ వైఫ్‌ను చూడ్డానికి ఎంతో ఉంది. కాని, మా చెల్లెలు పెళ్ళి కూడా అప్పుడే వచ్చింది.

సారథి : ఇపుడు చూస్తావు గదా! అదుగో, వస్తోంది ...

(సావిత్రి నౌకరుతో కాఫీ ట్రే పట్టించుకుని వస్తుంది. రాజాని చూసి ఆశ్చర్యపోతుంది. ఆమె కళ్ళల్లో సంతోషం, భయం, బాధా మెరుపుల్లా మెరుస్తాయి వరుసగా) ... సావిత్రీ! వీడు రాజా. నా బెస్ట్ ఫ్రెండ్. ఇంటర్ వరకు క్లాస్ మేట్స్ అండ్ రూమ్ మేట్స్ కూడా.

సావిత్రి : నమస్కారం. (కళ్ళు వాలిపోతాయి వెంటనే భయంతో. రాజా రెండు మూడు నిమిషాలదాకా మాట్లాడకుండా ఆమె వైపే చూస్తుంటాడు. సావిత్రి పనుందంటూ లోపలికి వెళ్ళిపోతుంది, తన తడబాటును అణుచుకోవడానికి.)

సారథి: ఏమిటోయ్! అలా చూస్తున్నావు? సావిత్రిని ఎక్కడైనా చూశావా ఏమిటి?

రాజా : నో నో! కాని, ఎవరో అచ్చు ఇలాంటి వాళ్ళనే చూశా నెప్పుడో. ఊఁ పరేగాని ఫియట్ కొన్నా వనుకుంటానే! కొత్తదా? పాతది తీశావా? (నౌకరు కారు గారేజిలో పెడుతూంటే చూసి అన్నాడు.)

సారథి : ఏమిటి ఒక్కసారే నా కారు మీదికి దూకేశావ్? కొత్తదే తీశాను. అదిగో! ఆ ఫ్రిజ్, కారు ఒక్కసారే కొన్నాను.

రాజా : గుడ్! నీకేమిటోయ్ మంచి హోదా! కారూ, స్వంత ఇల్లూ ...

సారథి : చెప్పడమెందుకు. అందమైన భార్యా. దాంతో ఎక్కౌంటు కూడా ఉన్నదను కూడా అనేసెయ్! (నవ్వుతూ అంటాడు గర్వంగా.)

రాజా : ఐ సీ, బాంకు అక్కౌంటు కూడా ఉందన్నమాట! ఎంత? లక్షా? రెండు లక్షలా?

సారధి : ఆఁ! ఆఁ! మరీ అంత ఆకాశాని కెత్తివెయ్యకోయ్... వేలల్లోనే ఉందిలే!

రాజా : అదృష్టవంతుడివి. సరే, వస్తాను. కాస్త స్నానం అదీ చేసి హోటలుకి వెళతాను. మళ్ళీ ఆలస్యమయితే మూసేస్తాడు.

సారధి : పోనీ ఇక్కడే తినెయ్యకూడదూ? సావిత్రికి మంచి పరదా, ఎవరికైనా వండి పెట్టడమంటే!

రాజా : నో. థాంక్స్, సారధీ! ఉద్యోగ మిప్పించావ్. రూము కూడా మీ ఇంట్లోని ఇచ్చావు. ఇంకా పెరుగనీకు రుణాన్ని. మన స్నేహాన్ని మింగేస్తుంది.

సారధి : భలేవాడివే. సరే. ఓ. కే! వెళ్ళిరా! నువ్వు వచ్చేప్పటికి బహుశా మేం ఉండం. నౌకరుంటాడు. పిలు. క్లబ్‌లో ఈ వేళ ఎవరో సినిమా తారది మంచి డాన్సుంది.

రాజా : ఓ, గుడ్! సావిత్రిగారికి మంచి బిజీ లైఫ్. గుడ్ నైట్. వస్తాను.

( రాజా వెళ్ళిపోతాడు. )

సారధి : సావిత్రీ! అయిందా అలంకారం. తొందరగా రావాలి.

( సావిత్రి లోపలినుంచే సమాధానం చెబుతుంది. )

సావిత్రి : ఈవేళెందుకో రా బుద్ధి కావడం లేదు. మీరు వెళ్ళి రండి!

సారధి : అదేం కుదరదు! వాళ్ళ కిందాకే ఫోన్ చేశాను, రెండు టికెట్స్ తీసి పెట్టమని. అందరూ ఫామిలీతో వస్తూంటే, నేను ఒక్కణ్ణే వెళితే ఏం బాగుంటుంది? కమాన్. రా!

(సావిత్రి ఆ పైన మాట్లాడకుండా తయారై వస్తుంది. )

సారధి : అదేం జాకెట్? ఎర్రని చీర మీదికి తెలుపు వేశా వేమిటి? ముఖాన బొట్టేదీ!

సావిత్రి : సారీ! మరిచేపోయాను. ( అంటూ మళ్ళీ లోపలికి వెళ్ళి జాకెట్టు ఎర్రనిది వేసుకుని, ముఖాన బొట్టు పెట్టుకుని వస్తుంది. )

( ఇద్దరూ వెళ్ళిపోతారు. వెంటనే లైట్లు ఆరిపోతాయి. రెండు నిమిషాల తరవాత మళ్ళీ వెలుగుతాయి. అదే ఇల్లు! సావిత్రి వరండాలో కూర్చుని స్వెట్టరు అల్లుతూంటుంది. అంతలోనే రాజా ప్రవేశిస్తాడు. )

రాజా : హల్లో, నమస్కారం, సావిత్రిదేవిగారూ!

సావిత్రి : ( ఉలిక్కిపడుతుంది. ) ఓ—నువ్వా, రాజా, ఎవరో అనుకున్నాను. రా. కూర్చో. నాగన్నా! మరో కుర్చీ తీసుకురా.

రాజా : నో. నో. కుర్చీ లెందుకు లెండి. నిలబడే ఉంటాం. ఆఫ్టరాల్ గుమాస్తా గాణ్ణి. తలదాచుకోడానికి పూరి గుడిసైనా లేని వెధవని. మీ ఇంట్లో మీ దయాదాక్షిణ్యాల మీద బతుకుతున్న బికారిని.

సావిత్రి : అయిందా, ఉపన్యాసం? ఇంకా ఉందా? వచ్చినప్పటినించి చూస్తున్నాను నీ ధోరణి! నేను కారులో క్లబ్బు కెళుతూంటే నీ కళ్ళలో ఈర్ష్య! పార్టీ కెళుతుంటే నీ గుండెల్లో మంట. మంచి చీర కడితే భస్మం చేసేస్తానన్నట్లు చూస్తావు! ఏమైంది నీకు? ఎందు కిలా ఈర్ష్యతో దహించుకు పోతున్నావు, రాజా!

రాజా : నీకోసం. నువ్వు నాకు దొరదలేదని.

సావిత్రి : ( అల్లడం ఆపి తల ఎత్తుతుంది. ) ఏమిటీ? నాకోసమా? ఇంకా నన్ను నువ్వు ప్రేమిస్తున్నావా? నీ ప్రేమ నిజమైందని మళ్ళీ నాటకం మొదలెట్టావా? రాజా! ప్లీజ్, ఇకనయినా నన్ను నన్నుగా బ్రతకనీ! నువ్వు న న్నుద్ధరిస్తావని కలలు గన్నాను. కాని, పెళ్ళి రేపనగా పారిపోయావే. ఆగు, అడ్డురాకు దయచేసి. చెప్పనీ. నాన్న వెదికితే ఏం తెలిసిందో చెప్పనా? నీకు నువ్వన్నట్లు బి.ఎ. డిగ్రీ లేదు అప్పుడు. ఉద్యోగమూ లేదు. అయినా, అంగీకరించాను నేను. కాని, అసలు మనిషే లేనప్పుడు ఎవరిని పెళ్ళాడను? బంధువులంతా నవ్వారు. ఉల్కో వాళ్ళు రాళ్ళు రువ్వారు. తరవాత ఎన్నాళ్ళకో కోలుకుంది నా మనస్సు. కింగతో కించమెక్కిన నాన్నకోసం సారధి గారితో పెళ్ళికి ఒప్పుకున్నాను.

రాజా : ( అతని కళ్ళలో కంగారు కనిపిస్తుంది. ) అన్నీ అబద్ధాలు!

సావిత్రి : ఎవరివి? నీవా? నావా? ఇంకా సాక్ష్యం కావాలా మన కథకి?

రాజా : గుడ్, అక్కర్లేదు. అది నీకు మంచికే జరిగిందిగా! చక్కగా హోదా, కారూ, అందం ఉన్నవాడు దొరికాడు. ఇంటి నిండా నౌకర్లు. పట్టు



నరుడు

చిత్రం—సి. వి. ఇట్టన్ మద్రాసు—

చీరలూ, డన్‌లప్ పరుపులూ, క్లబ్బులూ.

సావిత్రి: ఏం—నీ గుండెల్లో మంటగా ఉందా, నా సుఖ సంతోషాలు చూస్తూంటే? పోనీ నీక్కూడా కావాలా ఈ డబ్బూ, హోదా?

రాజా : ఏం? కావాలంటే ఇస్తావా? అంటే మళ్ళీ లైలామజ్నూ మవుదామా?

సావిత్రి: స్టుపిడ్, రాజా, ఇంకా రాక్షసుడివి కాబోకు. నే నిక ఎవరి లైలాను కాను! నీ ప్రేమ నాటకంతోనే నా గుండె పగిలిపోయింది.

రాజా : అబ్బా, మరి ఇంత సింగారం నిండా వైరాగ్యమే!

సావిత్రి : ( విరక్తిగా నవ్వుతుంది ) వైరాగ్యమే కాదు. దాన్ని మించిన శూన్యం తప్ప నాలో ఇక ఏమీ లేదు. సారధిగారికోసం బతుకుతున్నాను. కొన్ని సార్లు మనిషిలా బ్రతకాలనుకుంటాను. కాని, నా చుట్టూ మరో గోడ లేగూడుంది. అది నేను విలవిలా తన్నుకుంటూంటే వినోదం చూస్తోంది. అందరి కళ్ళకూ మేము అన్యోన్య దంపతులం. కొన్నాళ్ళు నిజమే. కాని, ఇప్పుడు మా మధ్య దూరం వేల యోజనాలు. మా మనస్సులు మాట్లాడుకోవడం లేదిప్పుడు. మా కెప్పుడూ హోదా, డాబూ, దర్పం, డబ్బూ, క్లబ్బులూ—ఇవే కావాలి. ఒంటరిగా ఉండలేం! ఉంటే ఆత్మ నిలదీస్తుంది. నిప్పురవ్వలా మండిపోతుంది! అందుకే ఎప్పుడూ బిజీగా ఉండాలి. ఉంటాం, ఉంటున్నాం.

రాజా : ఐ సీ. బావుంది ఉపన్యాసం. డబ్బు, సుఖాలూ చేదా? కొత్తగా ఉంది నీ ధోరణి! నా నుంచి దాయబోకు, సావిత్రీ! పోనీ అంత చేదుగా ఉంటే ఓ రెండు నా కిలా పారెయ్.

సావిత్రి : సారీ. నా దగ్గిర పైసా ఉంచ రెపుడూ! నేను షోకేసులో బొమ్మని, అంతే!

రాజా : సావిత్రీ! నిజంగా నా కివ్వాలనుంటే దొరక్కపోదు. ఏ నెలాపాలకి, ఎందుకో అయ్యేది మానుకుని నా కివ్వగలవు.

సావిత్రి : ఇవ్వలేను! అయినా నీ కెందు కివ్వాలి? ఎవరు నువ్వు? నా కేమవుతావు?

రాజా : పాత ప్రియుణ్ణి.

సావిత్రి : కాదు. పీడకలవి. అంతే. మళ్ళీ మాట్లాడకు. నిన్ను దెబ్బగొట్టకుండా మనిషిలా బ్రతకడం నేర్చుకో! ఎవరో సుఖపడుతున్నారని ఏడ్చే వాళ్ళంటే నాకు ఒళ్ళు మంట. నాగన్నా! ఈ కుర్చీ తీసుకువెళ్ళి

లోపలపెట్టు. కారు తీసి బయటపెట్టు. క్లబ్బుకెళ్ళాలి. ( అంటూ ఆమె అతనివైపు కూడా చూడకుండా చకచకా నడిచి వెళ్ళిపోయింది. )

రాజా : ( నిర్విణ్ణుడయి! ) చూస్తాను, నీ గర్వం ఎన్నాళ్ళు రాజ్యమేలుతుందో? డబ్బులో మునిగి తేలే నీకు రెండు వేలు దొరకవా? నేను నీ కేమీ గానా? ఎలా కావో చూస్తాను. ఎన్నాళ్ళిలా సుఖాల్లో తేలిపోతావో, కార్లో ఖుషీగా షికార్లు కొడతావో చూస్తాను. నాకు లేని సుఖం నీ కెందుకుండాలి? ( అసహనంగా అటూ ఇటూ గది అంతా కలియ దిరుగుతాడు. కొంచెంసేపలా తిరుగుతూ ఒక చోట ఆగిపోయి, హాల్లో ఉన్న సావిత్రి–సారథుల ఫోటో వంక చూస్తాడు. ఏదో ఆలోచన తట్టినట్టు గాల్లోకి చిటిక వేస్తాడు. )

( తెర పడిపోతుంది. )

## రెండవ రంగం — తెర లేస్తుంది

( సారథి కుర్చీలో కూర్చుని పేపరు చదువుతూ ఉంటాడు. అంతలో రాజా ప్రవేశిస్తాడు. )

రాజా : హల్లో, సారథీ, గుడ్ ఈవినింగ్! సావీ! నాక్కూడా ఓ కప్పు కాఫీ! నీకు తెలుసుగా నా క్కొంచెం స్ట్రాంగ్ కావాలని. ఆఁ, ఏమిటోయ్! ఎలా ఉంది? మీ ఆఫీసు?

సారథి : ( ఆశ్చర్యంతో ) సావి ఎవ్వరా? సావిత్రేనా?

రాజా : ఆఁ, సావిత్రే! నీకు చెబుదామనుకుంటూనే మరిచిపోయానోయ్. సావిత్రి వాళ్ళ ఇంట్లోనే అద్దె కున్నాను కొన్నాళ్ళు! అబ్బ! ఎంత హాయిగా గడిచిందో ఆ లైఫ్. సాయంత్రం అయిందంటే చెస్, పేకాట మొదలెట్టేవాళ్ళం. సావీ, నేను ఒక వైపునే ఉండేవాళ్ళం. పాపం వాళ్ళ చెల్లీ, తమ్ముడూ చిత్తుగా ఓడిపోయేవాళ్ళు! ఓ, కమాన్! కాఫీయేగా?

( సావిత్రి కాఫీ తెచ్చి అందిస్తుంది. )

ఆఁ, సావిత్రీ! మొన్న నువ్విచ్చిన వంద రూపాయలూ నాలుగయిదు రోజుల్లో ఇచ్చేస్తాను. అరే! టైమ్ అయిపోయిందే! గుడ్ గాడ్! ఎక్స్‌క్యూజ్ మి, సారథీ! ఓ ఫ్రెండ్ 'లిటిల్ ఫ్లవర్' హోటల్లోకి రమ్మన్నాడు. థాంక్యూ, సావీ, ఫర్ యువర్ కాఫీ అండ్ కంపెనీ. అడేనోయ్, మొన్న నువ్వు టూర్ కెళ్ళినప్పుడు ఇద్దరం కలిసి 'ది వండర్' పిక్చర్ కెళ్ళాం. ఆఁ. మరి వస్తాను.

( హడావిడిగా టైమ్ తెలుసున్నట్లు పరిగెడతాడు. సారథీ, సావిత్రీ తెల్లబోతా రతని ధోరణికి. సారథి సావిత్రి ముఖంలోకి చూస్తాడు దీక్షగా. )

సావిత్రి : మీరు నమ్ముతున్నారా అతని మాటలు?

సారథి : ఆఁ, ఆఁ. ఏది నమ్మాలో, ఏదీ నమ్మకూడదో అని ఆలోచిస్తున్నాను. అయితే, మీ రిద్దరూ మంచి స్నేహితులన్న మాట?

సావిత్రి : స్నేహం కాదు. పచ్చ గడ్డి వేసినా భగ్గుమంటోం దతని గుండెల్లో! అంత కక్ష ప్రజ్వరిల్లుతోంది. ఎందుకంటారా? మన భోగభాగ్యాలు చూసి అతనికి కళ్ళు కుడుతున్నాయి. ఈర్ష్యతో ఉడికిపోతున్నాడు. అందుకే...

సారథి : ఇలా వాగాడంటావా? నే నమ్మను. మొన్న 'ది వండర్' పిక్చర్లో నీకు డ్రింక్ తెచ్చి ఇచ్చాడా, లేదా?

సావిత్రి : ఇచ్చాడు. కాని, నే నతన్ని అడగలేదు. మనస్సు బావుండక నాగులుతో చెప్పి పిక్చరు కెళ్ళాను! కాని, అది తెలుసుకుని అతనూ వచ్చాడు.

సారథి : మరి వంద రూపాయల కథేమిటో?

సావిత్రి : మరో అబద్ధం. అంతే! మిమ్మల్ని నమ్మించడాని కిదొక ఎత్తు వేశాడు. రెండువే లడిగాడు. లేవన్నాను. ఆ కోపంతో ఇలా సాధిస్తున్నాడు.

సారథి : సావిత్రీ! తప్పుచేస్తే ఒప్పుకోవడం మంచివాళ్ళ లక్షణం.

సావిత్రి : కాని, నేనేమీ తప్పు చేయలేదు! నా గుండెల్లో ఇంకా మంచి చెడుల కున్న భేదం మేలుకునే ఉంది? అందుకే నిర్భయంగా ఉండగలుగు తున్నాను.

సారథి : షటప్! ఏమిటా వాగుడు! ఎవర్ని మ న్నవేది? లలితం టే నీ కిష్టంలేదు. అందుకే నీ ఏడుపు. నేను మగవాణ్ణి. జల్సాగా తిరుగుతాను. తిరుగుతాను!

సావిత్రి : తిరక్కూడదు. అది అల్లా [illegible] నిప్పులాంటిదనం. [illegible] దైనంత మాత్రాన నిప్పుల్లోకి దూకడం సాధ్యం అవుతుందా? నా పువ నా బ్రతుకుంది. నా సుఖం నట్టేట్లో కలుస్తోంది. మనస్సు చితికిపోతోంది! పరువూ ప్రతిష్ఠ మట్టిపాలౌతున్నాయి.

సారథి : ఇప్పుడు నీకేం తక్కువ చెయ్యలేదు. పరువు పోతే పది లక్షలు పారేసి కొనుక్కుంటాను. కాని, లక్ష్మినిమాత్రం వదులుకోలేను.

సావిత్రి : మరింకా నే నెందుకూ? ఈ ఇల్లూ, నా కెందుకు? దానితోనే ఊరేగండి!

సారథి : యూ బ్లడీ ఫూల్! ఐ విల్ కిల్ యూ. జాగ్రత్త! మళ్ళీ నోరెత్తకు! ( చెయ్యెత్తి కొట్టబోయి ఆగిపోతాడు. )

సావిత్రి : మీరు కూడా జాగ్రత్తగా ఉండడం మంచిది. ఇదేం రామాయణకాలం కాదు. మీరు శ్రీరామచంద్రులూ కాదు, నేను సీతని కాదు—నోరు మూసుకుని నిప్పుల్లోకి దూకడానికి! భూగర్భంలో కలిసిపోవడానికి!

సారథి : ( వ్యంగ్యంగా ) నువ్వా, సీతవా? కాదు! రాక్షసివి! నిజమే!

సావిత్రి : అవును. మీలాంటివాళ్ళతో జీవితం పంచుకోవడ మంటే రాక్షసిగా మారవలసిందే!

సారథి : యూ బ్రూట్! గో టు హెల్! ( విసురుగా వెళ్ళిపోతాడు. అంతలో రాజా ప్రవేశిస్తాడు. )

రాజా : ఎలా ఉందోయ్, సావీ, మన ప్లాను?

సావిత్రి : ( వ్యంగ్యంగా, కోపంగా ) చాలా బాగుంది! ఇక రావణాసురుడు సీతను ఎత్తుకు పోవడమే మిగిలింది, మహారాజా!

రాజా : ఓ. కే! వండర్‌ఫుల్! అయితే, ఎప్పుడెత్తుకు పొమ్మంటావు, డార్లింగ్? ఇప్పుడేనా? లేక ఇంకేదైనా మంచి ముహూర్తం ఉందా? మనలో మన మాట—ఓ పది వేలు కూడా మూట కట్టి ఉంచు!

సావిత్రి : పదివేలేం ఖర్మ ... ఖరమైన వేసుకో! కాని, ముందుగా కొత్త ఈ కొత్త చెప్పులతో సన్మానించ నివ్వు, డియర్!

రాజా : ఓ అదా సంగతి! సన్మానం నాక్కాదు, సావీ, మీ భర్తగారికి చేయాలి. పాపం, ఆ లలితాదేవి విషవలలో కిందూ మీదూ తెలియనంతగా మునిగి పోతున్నాడు.

సావిత్రి : నా స్వంత విషయాల్లో జోక్యం కలగ జేసుకోవడానికి నువ్వెవరివి?

రాజా : ఒకానొకప్పుడు తమరి ప్రియుణ్ణి. మరిచిపోయారా, దేవీ?

సావిత్రి : ఎలా మరిచిపోగలం, మహారాజా! మంచివాళ్ళ నైతే మరిచిపోవచ్చు. కాని, మీవంటి నరకాసురుణ్ణి మరిచిపోవడం అంత సులభం కాదే? సావీ, గీవీ అనడం మాని నీ హద్దెంతవరకో అంతలోనే ఉండు.

రాజా : ఉండాలనే ప్రయత్నిస్తున్నాను మరి. వస్తాను. మళ్ళీ కథ మంచి పట్టులో ఉన్నప్పుడు కనిపిస్తాను. బై. ( వెళ్ళిపోతాడు. )

( నౌకరు ప్రవేశిస్తాడు. బయట హోరున వర్షం కురుస్తున్నప్పుడు. )

నాగన్న : అమ్మగోరూ! వాన కురుస్తాంది. లెగండి. కిటికీలు మూసేస్తాను.

సావిత్రి : ఫర్వాలేదులే, నాగన్నా! నేను మూస్తాలే నువ్వెళ్ళు.

( అతడు వెళ్ళిపోతాడు. )

ఏమిటో! ఈ కొంప ఆఖరికి కురుక్షేత్రమయ్యేటట్టుంది! నా గుండెల్లో కుంపటి వెలిగించారీ రాజా, లలిత! ఎలా గట్టెక్కాలి? ( లైట్లు ఆరిపోతాయి ఓ నిమిషంసేపు. ) మళ్ళీ లైట్లు వెలిగేసరికి సారథి, లలిత సోఫాలో ఒకరి పక్కన ఒకరు కూర్చుని ఉంటారు.

లలిత : ఎప్పుడొస్తుం దయితే మీ శ్రీమతి?

సారథి : రేపు రావచ్చు బహుశా! వాళ్ళ నాన్నకి కులాసాగానే ఉందట. నిన్న ట్రంక్‌కాల్లో చెప్పింది—మళ్ళీ నరకం మొదలౌతుంది. డియర్! ఓ పని చేద్దాం. నాలుగు రోజులు సెలవు పెట్టేస్తాను. అలా ఊటీదాకా పోయొద్దాం. ఏమిటి? ఓ. కే!

లలిత : ఎస్. కాని, ఓ షరతు మరి.

సారథి : ఏం కావాలో చెప్పవోయ్. ఊఁ, కమాన్.

లలిత : ఏం లేదూ? డాడీ ఏదో బిజినెస్ పెట్టాలనుకుంటున్నారు. ఓ పది వేలు తక్కువయ్యాయి. మిమ్మల్నడిగి ఇప్పిస్తానన్నాను.

సారథి : ఎగ్రీడ్. ఇస్తాను. మరి నాదికూడా ఓ షరతు.

లలిత : ( అతని చేతిని మృదువుగా చెంపల కానించుకుంటూ ) ఏమిటండీ? ఎంత షరతులైనా సరే. ఓ. కే.

సారథి : పెళ్ళి మన [illegible] ఐ మీన్ నా [illegible]

గానే ఉండిపోవాలి జీవితాంతం.

ఓ, అదా! అలాగే అది ఓ షరతే. మరి వస్తాను. రాజా రావ్వే వేళయిందేమో!

( సావిత్రి ప్రవేశం అంతలో—)

: అరే! లలితాదేవీ, మీరా? నిజంగా మంచి సర్ప్రైజ్! మా ఇల్లు పావనమయిందన్నమాట! మా వారి కళ్ళకి దయ కలిగిందో మిమ్మల్ని ఆహ్వానించారీ వేళ! అరే, కూర్చోండి. కాఫీ పంపిస్తాను.

ఇద్దరూ తెల్లబోతారు. లలిత తేరుకుంటుంది కొంత సేపటికి.)

ఏమిటి, ఈ రోజే వచ్చేసింది?

అదే నాకూ అర్థమవడం లేదు. బహుశః రాజ గాడేమైనా చెప్పాడేమో?

: ( కాఫీ కప్పులతో వస్తుంది ) ఇంత ఏమిటలా ఉన్నారు, పాపం? బోరుగా ఉందనుకుంటాను మీకు? లలితగారూ! మీరు మా వారిని మంచి సరదాగా ఉంచుతారు. కాస్త నాక్కూడా చెప్పండి ఆ ఉపాయం!

మీరు మనస్సులో ఏమీ దాచుకోరనుకుంటాను. అదే మంచిది. ఇందులో ఉపాయం ఏముందీ? బహుశా నా అందం కావచ్చు.

: మీరు దాచుకోలేని అందమేమో! మీ రిలా స్వేచ్ఛతో చేతులు కలిపి నీతి నియమాల్ని గంగలోకి విసిరేస్తామంటే అనే వాళ్ళెవరూ లేరా? పోనీ మీ మనస్సు నిమ్మల్ని నిందియ్యదా?

( పెద్దగా నవ్వుతుంది. ) మనస్సా? నిందిస్తుందా? ఎందుకూ? నే నేం తప్పు చేశానని? సారధి, కెన్ యూ సే ఎనీథింగ్? మీరు నాకు వచ్చారు. నా స్వేచ్ఛాభావాలు మీకు నచ్చాయి. అంతేగా?

: ఒక్క సందేహం, లలితాదేవీ! మనస్సుకి వంద మంది నచ్చుతారు. మీ భావాలు ఎందరికో బాగుంటాయి. మరి వారందరితో ఇలాగే చేతులు కలపగలరా? ఏం అనుకోకండి, స్వేచ్ఛ మీద అంత మంచి అభిప్రాయం లేనిదాన్ని. అయితే, మీకు చెప్పలేనేమో. కాని, దీని వల్ల నా కెంత హాయీ, ఆనందం లభిస్తున్నాయో చెప్పలేను. పోనీ, మీరే చెప్పండి. మీ వారిని మీ మాట వినిపించలేరు. నేను వినిపించగలను. మీ వారే కాద ! నాతో పరిచయం ఉన్న వాళ్ళెవరైనా సరే, నా మాటంటే వాళ్ళకి వేద వాక్కు!

: కోప్పడకండి. మీది నా కంటే చిన్న వయస్సు! నా కన్నా అందంగా ఉన్న మీరు కనపడగానే నన్ను నిర్లక్ష్యం చేస్తున్నారీయన! రేపు మా కంటే అందమైన వాళ్ళు కనిపిస్తే మీ గతి అంతే.

సారధీ, అంతేనా?

( సారధి మౌనం వహిస్తాడు. )

: సారదే కాదండీ, మీరు మీ జనానో అనుకుంటున్న ప్రతి మనిషీ అదే చేస్తాడు! ఆఖరికి మీ హద్దులేని స్వేచ్ఛే మిమ్మల్ని పరిహసిస్తుంది. బజారు మనిషి అన్న పేరుతో పిలుస్తారీ ఘరానా మనుషులందరూ. పోనీ, ఇప్పటినాకానా ఎందుకు? మిమ్మల్ని ప్రేమిస్తున్నారు! మీ మాటే వింటున్నారు! ఒక్కసారి మిమ్మల్ని వెంట బెట్టుకుని రేపు ఆఫీసరు ఇచ్చేటీ పార్టీకి తీసుకెళ్ళమనండి?

ఏం, సారధీ, ఏమిటీ, నేను రాకూడదా మీ వెంట?

( మాట్లాడడు. )

: బహుశా అర్థమైందనుకుంటాను మీ అర్థమేమిటో?

స్టాపిట్, మిసెస్ సారధీ! మిస్టర్ సారధీ, చెప్పు. రేపు నే వస్తాను.

ప్లీజ్! నన్నర్థం చేసుకో లలితా! మా ఆఫీసరు కిలాంటివి గిట్టవు. ఉద్యోగం లోంచి తీసిపారేస్తాడుకూడా.

మరి మన అనుబంధానికి అర్థమేమిటి? నా స్థానమేమిటి నీ హృదయంలో?

: నేను చెబుతాను. లైసెన్సు లేని కీలుబొమ్మ మీరు. నేనం నేసి కొనుక్కోమంటున్నారు మీ స్వేచ్ఛనీ, అందాన్నీ. ఈ మగవాళ్ళని నమ్మి నిండు జీవితాన్ని అర్థహీనమైన దాన్నిగా చేసుకుంటున్నారు.

నే నేమంత పిచ్చిదాన్ని కాదు, సావిత్రీదేవి. ఇదుగో. పది వేలకి చెక్కు. నా స్నేహానికి వెలగట్టి పుచ్చుకున్నాను. ఇలాంటి గోముఖ వ్యాఘ్రాలుంటాయని తెలుసు. కానీ, మీ రన్నట్టు స్వేచ్ఛకికూడా హద్దులుండాలని తెలుసుకోవడం ఆలస్యం అయిపోయింది! ఈ మనిషి కాలేజీలో చదువుతూన్నప్పుడు మా ఇంట్లో అద్దెకున్నాడు. పిచ్చి పిచ్చి ఊహాల్ని నాలో రేపెట్టి పాత కాలం [illegible]

తన్ను నాత లవాలలో తేలించి చివరికి దొంగలా పారిపోయాడు ఆ హోటలు మేనేజరు పట నుంచి తప్పించుకోవడానికి నా శీలాన్ని నాశనం చేసుకో వలసి వచ్చింది నిజంగా ఆడదాని కలాంటి స్వేచ్ఛ పనికి రాదని తెలుసుకునేసరికి కీలుబొమ్మలా మార్చివేశారు కొందరు. సారధీ, గుర్తు పట్టావా? నీరజని నేనే. పెళ్ళి వద్దన్నావు. మా బావ అందగాడు కాదన్నావు! మనస్సుని కళ్ళెం వేసి ఆపకూడదన్నావు. మగవాళ్ళతో స్నేహం తప్పు కాదన్నావు. స్వేచ్ఛ ఆడవాళ్ళకీ కావాలని చెప్పావు. ఇవ్వి చెప్పి పారిపోయావు. కాని, నిన్ను పట్టుకున్నాను మళ్ళీ.

సారధి: ( ఆశ్చర్యంతో ) నీరజా! నువ్వా?

సావిత్రి: నా బతుకే కదన్నమాట! మీదికూడా ఉద్ధరించాలా?

లలిత: మిస్టర్ సారధీ నీతో పెళ్ళి జరగాలి! అంతే! ఎలా జరగాలో నీకు తెలుసు. సావిత్రిగారూ! మీరు కదన్నా, అప్పన్నా మీ చెల్లెలిగా దాసి నవుతా.

సావిత్రి: మనఃస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. నీరజా! ఈ నిప్పు ఇంకా ఎందరిని కాల్చి భస్మం చేస్తుందోనని భయపడి చస్తున్నాను! నీ సాయంతో అది కట్టిపెస్తే అదే పది వేలు!

సారధి: యూ డెవిల్స్! కాల్చి పారేస్తాను, జాగ్రత్త. ( కోపంతో ఊగిపోతాడు. )

లలిత: ( నవ్వుతుంది పెద్దగా ) లాభం లేదోయ్, సారధీ! నీ తప్పు నిన్నే కాల్చి వేస్తుంది. కాల్చి తీరుతుంది! నాతో నీ పెళ్ళి ఖాయం!

సారధి: నీతోనా? ఛీ! వేశ్యకి పెళ్ళి మీద మనసైందా? ( వ్యంగ్యంగా అంటాడు )

లలిత: అవును, డార్లింగ్! ఆ వేశ్య మీదే నీకు మనసైందేమో! మరి మనస్సు మోజు పడుతున్నప్పుడు కాదని కళ్ళెం వేస్తే పాపంగాదూ?

సారధి: ఎందరిని పెళ్ళాడావు ఇలా?

లలిత: పెళ్ళాడాలనుకున్న కొందర్లో నువ్వే మొదటివాడివి.

సారధి: నిన్ను చంపి నేను చస్తాను. కాని, నిన్ను పెళ్ళాడను.

లలిత: నా గురించి నాకేమీ బెంగ లేదోయ్, డార్లింగ్. నే నెప్పుడో చచ్చిపోయాను. కాని, నిన్ను మాత్రం చావనియ్యను. అందుకే మనస్సు ఏడుస్తున్నా, బతికున్నాను. నా కోసం ఏడ్చే వాళ్ళే లేరు— చచ్చినా బతికినా. ఎందరో నవ్వుతున్నారు నన్ను చూసి. అందుకు కారణం నువ్వు. మరి నిన్నెలా వదులుకోగలను, డియర్!

సావిత్రి: లలితా!సారీ. నీరజా! నీకు నేనున్నాను. ఈ గుండెలో ఊపిరి ఉన్నన్నాళ్ళూ మనం అక్కా చెల్లెళ్ళం! నీ బాధ నే నర్థం చేసుకున్నానమ్మా, రా!

లలిత: అక్కా! ( అంటూ సావిత్రి భుజాల మీద వాలిపోతుంది ఏడుస్తూ. ) నీ కన్యాయం చేస్తున్నాను. కానీ. . . కానీ నా కెవరూ లేరు. నన్ను కాకుల్లా పొడుస్తున్నా రెందరో! నేను నీతి లేని దాన్నట! కాని ఎవరు నన్నలా చేసింది? సారధికి నీతుందా మరి? అతన్ని ఈ సంఘం గౌరవిస్తుందేమిటి? శీలం లేని ఆడదాన్ని వేశ్య అంటున్నారు. మరి శీలం లేని మగవాణ్ణి ఏమనాలి? ఎవరు శిక్షించాలి? ఎలా? చెప్పు. చెప్పక్కా! ఈ గుండెలు మండిపోతున్నాయి.

సావిత్రి: (కన్నీళ్ళు ఒత్తుకుంటూ) ఊరుకో. ఏడవకు, నీరజా! ఈ సంఘంలో కొంతమంది గొప్పవాళ్ళ మనుకుంటారు. వాళ్ళు అనుకున్నదంతా న్యాయమేనని తీర్మానించేశారు. కాదన్న వాళ్ళని వెలి వేశారు. పిరికి వాళ్ళన్నారు. ఎదిరించలేని మన ఆడవాళ్ళని మరీ పాతాళానికి అణగద్రొక్కి వేస్తున్నారు. కాని, మారుతుం దీ న్యాయం. నీతి నియమాలు అందరికీ అవసరం. అది ఈ నాడు కొందరి గుండెల్లో జ్యోతిలా మండుతూంది. మండి మండి ప్రపంచమంతా వ్యాపిస్తుంది. అంతవరకే యుద్ధం తప్పదు.

సారధి: లలితా! పిచ్చి పిచ్చి ఊహాలు మాని ఇక్కణ్ణుంచి వెళ్ళిపో. ఇది నా ఇల్లు! నా సంసారం!

సావిత్రి: నాదికూడా అని గుర్తుంచుకోండి.

సారధి: షటప్! ఆట్టే వాగకు. చంపేస్తాను.

సావిత్రి: ఆడదాన్ని చంపడం మీ మగవాళ్ళకేం కొత్త కాదని తెలుసులెండి. ఈ మధ్యే ఢిల్లీలో పేరు పొందిన డాక్టరిలాగే భార్యను చంపి జైల్లో కూర్చున్నాడు. బహుశా మంచి పోయారేమో.

సారధి: స్టాప్ దట్ నాన్‌సెన్స్. నువ్వుకూడా దానితో పో. [illegible] రాజాని కూడా తీసుకుపో.

సావిత్రి: నాతోకూడా ఎందుకు లెండి! మీకుతోడు కావద్దూ. ఇక్కడే ఉంటుంది. [illegible]

[illegible]

సావిత్రి: ఆ ఏడ్పేదేదో ఇక్కడే ఏడుస్తారు లెండి. లలితా, పద! ( ఇద్దరూ లోనికి వెళ్ళిపోతారు ).

సారథి: యూ రోగ్! చూస్తాను. అంతు తేల్చేస్తాను. ( పళ్ళు నూరుతాడు ) లలితా! నీ పనికూడా పడతానుండు. ఎలా ఈ ఇంట్లో ఉండగలవో చూస్తాను. ఇంతవరకూ నా ప్రేమే రుచి చూశావు. ఈ పైన పగకూడా రుచి చూపిస్తాను.

( కోపంగా అటూ ఇటూ తిరుగుతూంటాడా గదిలో )

( అంతలో రాజా ప్రవేశిస్తాడు. )

రాజా: హల్లో, సారథీ! ఏమిటోయ్, మంచి హడావిడిగా ఉన్నావనుకుంటానే!

సారథి: ( కోపాన్ని దిగమింగి ) ఏం లేదు. రా! ఏమిటి? నీ ఉద్యోగం పోయిందా?

రాజా: పోతే పోయిందిలే! మీ ఆఫీసులో ఏదో చెప్పి ఉండటగా. సావిత్రి చెప్పింది. తప్పకుండా మనకే ఉంచాలోయ్! ఆఁ, మరిచేపోయాను. నీ దగ్గర నుంచి ఓ ఐదు వందలు తీసుకున్నానోయ్ మళ్ళీ! ఇంద. ప్రస్తుతానికి ఓ వంద మాత్రం ఉన్నాయి. ( పర్సు తీసి ఉద్దేశ్య పూర్వకంగా ఓ ఫోటో కింద జారవిడుస్తాడు. ). . . అరే, మై డార్లింగ్. నా జీవితంలో అదృష్టమోయ్.

సారథి: ( చూస్తాడు! మళ్ళీ చూడాలని ప్రయత్నించేంతలో హడావిడిగా పర్సులో పెట్టేస్తాడు రాజా ఫోటోని ) ఓ సారి చూడనీ! ఎవరో!

రాజా: ఆ దేవతని నీక్కూడా చూపిస్తాను కాని, ఇంద! వంద తీసుకో! ( నూరు రూపాయల నోటు ఇచ్చి వెళ్ళిపోతాడు. )

( సారథి నోటు తీసి జేబులో పెట్టుకోబోతూ పరీక్షగా చూస్తాడు. దాని మీద ఖాళీలో వ్రాసి ఉంది. . . )

సారథి: ఇదేమిటి? నా ప్రియమైన రాజాకి—సావిత్రి. ఆహా! కథ ఇంతదాకా వచ్చిందన్నమాట! అయితే, ఫోటోకూడా నీదేనా? సావిత్రీ? ఇక చూడు! నిన్ను ముక్కలు ముక్కలుగా నరికి పారేస్తాను.

( కోపంతో వెళతాడు. లైట్లు ఆరిపోతాయి.
సావిత్రి ఏదో పుస్తకం చదువుతూండగా వస్తాడు సారథి. )

సారథి: సావిత్రీ, ఈ నోటెవరి కిచ్చావ్? ఎందు కిచ్చావ్? ఎక్కడిది? ( నోటు చూపిస్తాడు. )

సావిత్రి: ( తల ఎత్తి చూస్తుంది ) నే నెవరికీ ఇవ్వలేదు.

సారథి: మరి ఈ రాసిం దెవరు? నువ్వేగదూ?

సావిత్రి: బహుశా అది మీ కెవరిచ్చారో వాళ్ళే రాసి ఉంటారు. అడక్క పోయారా? అయినా, నా కేం ఖర్మ రహస్యంగా నోట్లూ, చెక్కులు రాసివ్వడానికి?

సారథి: అవును నీ కేం ఖర్మ? ఇంట్లోనే ఉన్నాడుగా ప్రియుడు! రాసక్రీడలు బాగా జరుగుతున్నాయిగా!

సావిత్రి: ( కోపంగా ) ఆపండి! నా కెవరూ లేరు. నేను కాదు రాసక్రీడల్లో తేలిపోయేది... ఎవరో మీకే తెలుసు!

సారథి: షటప్! ఆ రాజా గాడికి ఫోటో ఇచ్చావ్? కావ్యాగా ఇంకా ఎన్ని ముద్దులిచ్చావో, ఇంకా ఎంత సుఖాన్ని అందించావో చెప్పు, డియర్!

సావిత్రి: (కోపంతో లేచి నిలబడుతుంది ) నా గుండె లిప్పటికే మండి పోతున్నాయ్! నన్నింకా రాక్షసిగా చెయ్యకండి. ఆ సుఖాలు మీరు కొనుక్కున్నారు. నరకం చేసి నవ్వుతున్నారు.

సారథి: యూ రోగ్! ఇడియట్! ఐ విల్ కిల్ యూ. ( పిస్టలు తీస్తాడు )

సావిత్రి: ( నవ్వుతుంది విరక్తిగా ) మీ రిలా చేస్తారని నా కెప్పుడో తెలుసు. కాని, జాగ్రత్త. ఇదిగో, చూడండి ఇదేమిటో తెలుసుగా! పళ్ళు కోసే చాకు. కాని, నా కిది చాలు. నన్ను చావనియ్యండి!

సారథి: చంపుతావా నన్నయితే? కాని, అది నువ్వు నా మీద విసిరే లోపల నీ గుండెల్లోకి దూరిపోతుంది, డియర్! ( పేల్చబోతూంటే లలిత వస్తుంది )

లలిత: ఆఁ ఆఁ ఆగు! డార్లింగ్, ఎంతయినా భార్య కదా! కాస్త ఆఖరి విన్నపం ఏదైనా ఉందేమో చూడు!

సారథి: ఓ, నువ్వూ ఉన్నావా? గుడ్! ఒకేసారి రెండు పిట్టలు. రా! కమాన్! ముందు నువ్వు! ( పేల్చుతాడు. లలిత చేతి మీద తగులుతుంది. బాధగా అరుస్తుందామె. )

సావిత్రి: ఆఁ, అమ్మో! లలితా, రక్తం! ఉండు డాక్టర్ని పిలుస్తాను! ( డాక్టరుకి ఫోను చేస్తుంది. సారథి కంగారుగా వెళ్ళిపోతాడు. )

( తెర వాలిపోతుంది. )

తెర లేచేసరికి కోర్టు దృశ్యం కనిపిస్తుంది. జడ్జి కూర్చుని ఉంటాడు. బోనులో లలిత నిలబడి ఉంటుంది. ఆమె కెదురుగా ప్లీడరు నిలుచుని ఉంటాడు.

మరో వైపున నాలుగు కుర్చీలు, టేబుల్. దానిమీద లా పుస్తకాలు ఉంటాయి. మరో ప్లీడరు, ఇంకా ఇద్దరు ముగ్గురు కూర్చుని ఉంటారు.

ప్లీడరు: మిలార్డ్! ఈ ముద్దాయి అసలు పేరు నీరజ. మొదటినించీ ఈమె క్యారెక్టర్ మంచిది కాదు. సారథిగారు డబ్బు కలవారని, వలలో వేసుకోవాలని చూసింది. సాధ్యంకాక మళ్ళీ లలితలా వారి ఇంట్లో ప్రవేశించి సారథిగారిని చంపడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలో ఆత్మరక్షణ కోసం ఆయన ఈమె పైన పిస్టల్ పేల్చవలసి వచ్చింది.

లలిత: అయ్యా, ప్లీడరుగారూ! ఈ మాట మీ కెవరు చెప్పారో సెలవిస్తారా?

ప్లీడరు: నౌకరు నాగన్న, రాజాగారు—ఇద్దరికీ తెలుసు! చూశారుకూడా?

లలిత: ఓహో! అయితే, మీరు చూడ లేదన్నమాట! వాళ్ళు చూపింది అబద్ధం, అసలెవరూ లేరప్పుడు!

ప్లీడరు: అదలా ఉండనివ్వండి. నిజం చెప్పండి. హోటలు మూర్తిగారిని మీరు ప్రేమించారా?

లలిత: ఏం? ఆయనకూడా ప్రేమించలేదని మీతో మొర పెట్టుకున్నాడా?
( ప్రేక్షకుల్లోనించి నవ్వు. )

ప్లీడరు: ఆన్సర్ టు ది పాయింట్, ప్లీజ్! మీ రాయన్ని పెళ్ళాడదా మనుకున్నారా?

లలిత: ఓ సారి పెళ్ళయిన వాళ్ళని పెళ్ళాడ్డానికి నా కేం ఖర్మ!

ప్లీడరు: మరి వారితో అంత స్నేహంగా ఎందుకున్నారు?

లలిత: స్నేహంగానా? అతని తోనా? అదేం లేదు! అదంతా నటన!

ప్లీడరు: మరి లాయరు రామనాథంగారితో మైసూరు ఎందుకెళ్ళారు?

లలిత: చూడ్డానికి!

ప్లీడరు: ఆయనకూ, మీకూ ఏ రకమైన అనుబంధం ఉందో చెబుతారా? డబ్బు కోసం ఎన్నాళ్ళా నాటకం ఆడారో చెబుతారా?

లలిత: నో. పాయింటు కొచ్చావన్న మాట. డబ్బు పెట్టి ఆడవాళ్ళని కొనేవాళ్ళందరూ మీ స్నేహితులనుకుంటానే.

ప్లీడరు: ప్లీజ్ నోట్ దిస్ పాయింట్, మిలార్డ్! మరి సారథిగారితో పరిచయం ఎన్నాళ్ళనుంచి?

లలిత: ప్లీజ్ నోట్ దిస్ పాయింట్, మిస్టర్. సారథిగారికి నేను ప్రేయసి నౌకప్పుడు. ఇప్పుడుకూడా! కావాలంటే ఎప్పుడో ఆయ న్నడగండి!

ప్లీడరు: మిలార్డ్! దీన్నిబట్టే ఊహించ వచ్చు, ఈ లలితాదేవి చరిత్ర! ఈమెకు శీలం పైన ఏమాత్రం గౌరవం లేదు! నీతి నియమాలూ లేవు!

లలిత: ( కోపంతో ) ఏయ్, మిస్టర్! ఒక్క మాట. ఇంత సేపు మీరు కష్టపడింది నాకు నీతీ నియమం లేదని చెప్పడానికా? అలా చెప్పడానికి మీకు సిగ్గు వెయ్యడం లేదూ? మ వ్వసలు మనిషివేనా?

ప్లీడరు: ఉన్న మాట చెప్పడానికి సిగ్గెందుకు?

లలిత: ఓహో. అయ్యా! తమ రెందాకా చదువుకున్నారో సెలవిస్తారా?

ప్లీడరు: బి. ఎ., బి. ఎల్.

లలిత: ఎందుకో!

ప్లీడరు: న్యాయాన్ని, నీతిని కాపాడాలని! వాటిని పోగొట్టుకున్న వాళ్ళకి న్యాయం చేకూర్చాలని.

లలిత: మరి మీ రిప్పుడు చేసిందేమిటి? నన్ను రక్షించారా?

ప్లీడరు: ఎలా రక్షించగలను? మీరు తప్పు చేశారు.

లలిత: ప్రేమించడం తప్పా? ప్రేమించానని చెబితే నమ్మడం తప్పా?

ప్లీడరు: ఓ సారి మోసపోయిన తర్వాత మళ్ళీ అదే తప్పెందుకు చేశారు?

లలిత: తప్పు చెయ్యకుండా ఉండాలని ప్రయత్నిస్తుంటే నన్ను రాక్షసుల్లా చుట్టుముట్టేశారు కొందరు. అది నా అపరాధం ఎలా అవుతుంది?

ప్లీడరు: ఈ సంఘంలో స్త్రీ అపరాధం చేస్తే శిక్షంతా ఆమే అనుభవించాలని మీకు తెలియదా?

లలిత: తెలిసేసరికే నా సర్వస్వం పోయింది! నన్ను రక్షించడాని కిప్పుడీ కోర్టు ఏమైందో? నన్ను రక్షించలేని కోర్టుకి, శిక్షించడాని కెక్కడుంది హక్కు? ఓ ఆడదానికి శీలం లేదని నిరూపించడానికి మీ రెవరు? ఎందుకు లేదూ అని అడగ్గలిగిన వారు, ఎవ రందుకు కారకులనికూడా ప్రశ్నించ రేమిటి? వాళ్ళు శిక్షార్హులు కారనా మీ నమ్మకం? లేక వాళ్ళు విరజిమ్మిన డబ్బు మహిమా అది? కాక వాళ్ళంతా మగ మహారాజులనా?

(సశేషం)